

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

- మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 27-6-2026 www.prajajyothinews.com పేజీలు : 8



# సన్న వరి సాగుకు

నల్గొండ, జూన్ 26 : కేంద్ర ప్రభుత్వం సన్న వరి రకాలనే సేకరించాలని నిర్ణయించడం, రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో సన్నబియ్యం భోజనం వడ్డించడం, కేంద్రం కొనుగోలు చేసిన మేరకే ధాన్యం సేకరిస్తామనడంతో రైతులు అనివార్యంగా సన్నవరి రకాల సాగుకు సన్నద్ధమవుతున్నారు. పంటకాలం పెరగడంతో పాటు చీడపీడలు ఎక్కువగా ఆశించే అవకాశాలుండడంతో పెట్టుబడి ఎక్కువ అవుతుందనే భయం ఉన్నా రైతులు సన్న వరి రకాల సాగుచేయడం తప్పడం లేదు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం సేకరించే ధాన్యంతో సరిపెట్టకుండా పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడంతో స్వల్పకాలిక దొడ్డు రకం వరిని ఎక్కువగా పండించే వారు. దొడ్డు రకం పారాబాయిల్డ్ రైస్‌కు అనువుగా ఉండడంతో మిల్లర్లు కూడా కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చేవారు. ఇప్పుడు ప్రభుత్వం సన్నవరి రకాలనే అది కూడా రాష్ట్రంలో, బయటా డిమాండ్ ఉన్న ఏడు రకాల వరిని మాత్రమే సాగు చేయాలని వ్యవసాయ శాఖ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నది. తెలంగాణ సోన, కూనారం వరి-2, జై శ్రీరాం, కేఎనఎం-7715, బీపీటీ (సాంబమసూరి), హెచఎంటీ సోనా, వరంగల్-44, (సిద్ది) రకాలను సాగు చేయమని ప్రభుత్వం సూచిస్తున్నది.రెండు కాలాలకు అనుకూలమైన తెలంగాణ సోనా, కూనారం వరి-2 రకాలపై రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. మిగతా ఐదు రకాలు కూడా వానాకాలం సాగుకు అనుకూలమైనవి అయినా సాంబమసూరి 145-150 రోజులు, హెచఎంటి సోనా 135 రోజులు, డబ్ల్యూజిఎల్ -44 145 నుంచి 150 రోజులు పంటకాలం కావడంతో వర్షాభావ పరిస్థితులు నెలకొంటాయనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఇప్పటికీ ఇంకా నార్లు కూడా పోయలేని పరిస్థితిలో ఉన్నారు.

**- విత్తనాలకు డిమాండ్ - ధరలు పెంచిన వ్యాపారులు - వర్షంపైనే ఆధారం... - విత్తనాలకు, క్రిమిసంహారక మందులకు పెరుగనున్న పెట్టుబడి**

## హలో బిసి చలో బోనగిరి పోస్టర్ ఆవిష్కరణ

- టిఆర్ పి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి ప్రసన్న



2 లో..

## విద్యార్థుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం ఉధృతం చేస్తాం



-ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడి బంద్ కావాలి-నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు

-తక్షణమే ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలులోకి తీసుకురావాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 26 (ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల దగ్గర నుండి వివిధ రకాల ఫీజుల పేరుతో లక్షల రూపాయలు దోపిడీకి పాల్పడుతున్న కూడా విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు.ఫీజుల దంద బందు అయ్యేంతవరకు ఎన్నినిర్బంధాలు వచ్చిన పోరాటాలను ఉధృతం చేస్తాం అని,ఎస్ఎఫ్ఐ, పీ.ఎస్.యు. జనసేవా సమితి,పి.డి.ఎస్.యు, పి.డిఎస్.యు,బీసీ విద్యార్థి సంఘాలు నేతలు సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడారు.

మిగతా 3లో...

# భక్తి శ్రద్ధలతో మొహరం వేడుకలు

-మొహరం వేడుకల్లో పాల్గొన్న భక్తులు



మోత్కూర్, జూన్ 26 (ప్రజా జ్యోతి): మోత్కూరు మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం హిందువులు, ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో మొహరం వేడుకలను నిర్వహించుకున్నారు. పీర్ల పెద్ద ఎత్తున వీధులలో ఊరేగింపు నిర్వహిస్తూ ఇంటింటికి వెళ్లి భక్తుల నుంచి పూజలను అందుకున్నారు. చివరి రోజు కావడంతో అల్వాల వద్ద పెద్ద ఎత్తున ఉత్సాహపరిచారు. అనంతరం రాత్రివేళ ఆయా గ్రామాలలోని చెరువులలో పీర్లను నిమజ్జనం చేశారు.

# ఆర్థిక సహాయం అందజేత

ఆర్థిక సహాయం అందజేస్తున్న యాదగిరి రెడ్డి



మోత్కూర్, జూన్ 26 (ప్రజా జ్యోతి): మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ముక్కెర్ల నర్సింహ మృతి చెందారు. శుక్రవారం వారి కుటుంబాన్ని సందర్శించి పరామర్శించి అండగా ఉంటానని రూ.5,000/-ఆర్థిక సహాయం ఏపీ ఐ డి సి మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో నరమల్ల రవి, తొంట బిక్షం, డి. రాములు, మతంగి నర్సింహా, డి.నాగేష్, ఎం.భిక్షపతి, ఎం.నర్సింహా, ముక్కెర్ల మచ్చగిరి , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

-ఎస్ఐ చిరంజీవి



నాగారం జూన్ 26 ప్రజాజ్యోతి: మాదక ద్రవ్యాల నిర్మూలన పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్ ఐ చిరంజీవి అన్నారు. శుక్రవారం నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలన లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని అన్నారు. మాదకద్రవ్యాలను చాక్లెట్లో పౌడర్ల రూపంలో సరఫరా చేస్తున్నారని బస్సులో ప్రయాణించేటప్పుడు ప్రయాణికులు జాగ్రత్త వహించాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వీర సోములు కానిస్టేబుల్ శ్రీనివాస్ హోమ్ గార్డ్స్ యువరాజ్ హరికృష్ణ గ్రామస్తులు ప్రయాణికుల తదితరులు పాల్గొన్నారు.

# Sirఇంటింటి సర్వే



ఆలేరు జూన్ 26 ప్రజా జ్యోతి : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గోలనుకొండ గ్రామంలో ఐఅతి కార్యక్రమం ఇంటిటి సర్వే శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎల్ఓ 204 మరియు బిఆర్ఎస్ యూత్ ఏజెంటు బలవంతుల అశోక్ ఇమ్యునేటర్ ఫారంలు పంపిణీచేశారు. ఈ సందర్భంగా సర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల పై అవగాహన ర్యాలీ

-ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, విద్యార్థులు



మోత్కూర్, జూన్ 26 ప్రజా జ్యోతి): యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని మోత్కూర్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. మోత్కూర్ పట్టణంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థుల, యువకులతో అవగాహన ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన యువతను ఉద్దేశించి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యం, విద్య, కుటుంబ జీవితం, భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతింటాయని తెలిపారు. డ్రగ్స్‌కు బానిసైతే వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా సమాజం పైనా ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ వెంకన్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హలో బిసి చలో బోనగిరి పోస్టర్ ఆవిష్కరణ

-టిఆర్ పి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి ప్రసన్న





ఆలేరు జూన్ 26 ప్రజా జ్యోతి: హలో బిసి చలో బోనగిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిఆర్పి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి ప్రసన్న పిలుపునిచ్చారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో విలేఖర సమావేశంలో పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకులు ఏకమై అధికారం చేపట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీసీ అధికారం రావాలంటే తీన్మార్ మల్లన్న బీసీల కోసం పోరాడుతున్నారని తెలిపారు. అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. జూలై ఐదున జరిగే సమరభేరిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క సామాజిక వర్గం హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ శాఖలో అవకతవకలు మట్టి టిపర్స్ మాయం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 26(ప్రజాజ్యోతి): సామాన్య ప్రజలకు నెలలు తరబడిన నో పర్మిషన్.నో రిలీజింగ్ ఆర్డర్ బడా కాంట్రాక్టర్లకు వెంటనే రిలీజింగ్ ఆర్డర్.ముడుపులు ముడితే నో ఫైన్ నిన్న గురువారం సాయంత్రం మట్టిలోడ్ వస్తున్న టిప్పర్స్ ని మైనింగ్ శాఖ సీజ్ చేయడం జరిగింది.శుక్రవారం ఉదయం తెల్లవారేసరికి ఎలాంటి జరిమానా షరతులు లేకుండా పర్మిషన్స్ తో రిలీజ్ చేయడం జరిగింది.నెలలు తరబడిన రిలీజింగ్ ఆర్డర్ ఇవ్వని మైనింగ్ శాఖ.వెంటనే రిలీజింగ్ ఆర్డర్ ఎలా ఇచ్చిందని పాత బాధితులు వాపోతున్నారు. రాజకీయ కోణం లో జరుగుతుందా లేక మైనింగ్ శాఖ లో ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నాయా అని తెలియక మాములు ఓనర్స్ తీవ్రఇబ్బందులకి లోనావుతున్నారు.దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి అవినీతి అధికారులని విధుల నుంచి సస్పెండ్ చేయాలి అని వాళ్ళు మీడియా ప్రకటన లో తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

- మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి



హాలియా,జూన్26(ప్రజా జ్యోతి) : మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డుకు చెందిన కోకల రేణమ్మ కు నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ కాపీని హాలియా మున్సిపల్ చైర్ పర్సన్ చింతల చంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అందజేశారు. అనంతరం ఇంటి నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పేద ప్రజల ఆశయాల సాధన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.అర్హత ఉన్న ప్రతి ఒక్క పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందేలా కాంగ్రెస్ పార్టీ నిరంతరం శ్రమిస్తుందని భరోసా ఇచ్చారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో కౌన్సిలర్ బొంగరాల యేసు రాజు, కౌన్సిలర్ సలహాదారులు నకిరేకంటి సైదులు,మజాహర్ మొహినుద్దీన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కుకడాల ఆంజనేయులు,గడ్డం రమణయ్య, మద్దిమడుగు కిషోర్,పోతే నాగరాజు,శోభన్,వేమయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాగలి పట్టిన నగర ప్రథమ పౌరుడు

### - దుక్కి దున్ని,మట్టితో మమేకమైన మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి



**హాలియా,జూన్25(ప్రజా జ్యోతి):**
అధికారం చేతిలో ఉన్నా,హోదా ఎంతపెద్దదైనా పుట్టిన మట్టిని, నమ్ముకున్న వ్యవసాయాన్ని మరువలేనని నిరూపించారు, హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి.నిత్యం ప్రజల సమస్యలు,పాలనా వ్యవహారాలతో బిజీగా ఉండే ఆయన,తాజాగా సరికొత్తఅవతారంలోకనిపించిఅందరినీఆశ్చర్యపరిచారు.సూటు, బూటు, అధికార లాంఛనాలను పక్కనబెట్టి,సామాన్య రైతులా మారిపోయారు.చేతిలో నాగలి పట్టి,ఎడ్ల జతను నడుపుతూ పొలంలో దుక్కిదున్నారు.తొలకరి పలకరింపుతో నేలతల్లి పులకరిస్తున్న వేళ,చంద్రారెడ్డి తన వ్యవసాయ పొలంలో స్వయంగా రంగంలోకి దిగారు.మున్సిపల్ చైర్మన్ హోదాలో ఏసీ గదులకే పరిమితం కాకుండా,ఎండను సైతం లెక్కచేయకుండా బురద రంగు అంటుకున్నా లెక్కచేయక శ్రమించారు.నగర ప్రథమ పౌరుడు ఇలా సాదాసీదాగా నాగలి పట్టి దుక్కిదున్నుతుండటాన్ని చూసి స్థానికులు,రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయంపై ఆయనకున్న మక్కువ,రైతుల పట్ల ఉన్న గౌరవానికి ఈ దృశ్యమే నిదర్శనమని స్థానికులు కొనియాడుతున్నారు.పదవులు వస్తుంటాయి,పోతుంటాయి.. కానీ మట్టిని నమ్ముకున్న గుణం,శ్రమ జీవనం ఎప్పటికీ మరువకూడదనే సందేశాన్ని ఆయన ఈ నూతన శైలి ద్వారా యువతకు, సమాజానికి చాటిచెప్పారు. ప్రస్తుతం చింతల చంద్రారెడ్డి నాగలి పట్టి దుక్కిదున్నుతున్న ఫోటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడమే కాకుండా,అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.

## ఘనంగా దుర్గామాత ఉత్సవాలు



**ఆలేరు జూన్ 26 ప్రజా జ్యోతి:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో దుర్గామాత 11వ వార్షికోత్సవ సందర్భంగా దుర్గమ్మ తల్లి ప్రత్యేక పూజలు మండల డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పూజలు నిర్వహించే నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, పరమేశ్వర్, కృష్ణ ,రాములు, శివ, రవి ,వెంకటేష్, హరీష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యపై ఎమ్మెల్యే
## జైవీర్ రెడ్డి మెరుపు స్పందన

### - హాలియా ఎన్ హెచ్ 167 రోడ్డు గుంతల పూడ్చివేత

### - ప్రయాణికులకు దక్కిన ఊరట



**హాలియా,జూన్26(ప్రజా జ్యోతి):** హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ హెచ్ 167 దేవరకొండ మిర్యాలగూడ వెళ్ళే ప్రధాన రహదారిపై ఏర్పడిన భారీ గుంతల వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతూ ఎంతోమంది వాహనదారులు తీవ్ర గాయాల పాలవుతున్న వైనంపై స్థానిక ప్రజలు బాధితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ప్రమాదకర పరిస్థితిని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన ప్రజా రక్షణే పరమావధిగా తక్షణమే స్పందించారు.వెంటనే నేషనల్ హైవే 167 ఉన్నతా అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి, యుద్ధ ప్రాతిపదికన రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చివేసి రహదారిని పునరుద్ధరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలు అందిన వెంటనే హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి స్వయంగా రంగంలోకి దిగి సంబంధిత అధికారులను సమన్వయం చేసుకుంటూ గుంతల పూడ్చివేత పనులను చకాచకా పూర్తి చేయించారు. ఎన్నో రోజులుగా ప్రాణ సంకటంగా మారిన రోడ్డు సమస్యను గంటల వ్యవధిలో పరిష్కరించి,తమ ప్రయాణాన్ని సురక్షితం చేసిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి లకు స్థానిక ప్రజలు వాహనదారులు నీరాజనాలు పలుకుతూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు.




# విద్యార్థుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం ఉదృతం చేస్తాం

### -ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడి బంద్ కావాలి-నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు

### -తక్షణమే ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలులోకి తీసుకురావాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 26 (ప్రజాజ్యోతి):**
సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల దగ్గర నుండి వివిధ రకాల ఫీజుల పేరుతో లక్షల రూపాయలు దోపిడీకి పాల్పడుతున్న కూడా విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు.ఫీజుల దంద బందు అయ్యేంతవరకు ఎన్నినిర్బంధాలు వచ్చిన పోరాటాలను ఉదృతం చేస్తాం అని,ఎస్ఎఫ్ఐ, పీ.ఎస్.యు. జనసేవా సమితి,పి.డి.ఎస్.యు, పి.డిఎస్.యు,బీసీ విద్యార్థి సంఘాలు నేతలు సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడారు.సూర్యాపేట జిల్లాలోని ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలు విద్యాసంవత్సరం ప్రారంభం నాటి నుండి ప్రభుత్వ నిబంధనలను,గవర్నమెంట్ ఆర్డర్స్ ను తుంగలో తొక్కి యదేచ్చగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారు.నర్సరీ నుండి పదవ తరగతి వరకు వారి ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు.ఏ ఒక్క పాఠశాల కూడా ప్రభుత్వ నిబంధనలను అమలు చేయడం లేదు.అనుమతులు లేకుండా వసతిగృహాలు నడపడం,పాఠశాలల్లో దుకాణాలు తెరిచి పాఠ్యపుస్తకాలు బెల్టు,షూ,యూనిఫామ్ తదితర వస్తువులను అధిక రేట్లకు విక్రయిస్తున్నారు.పలు పాఠశాలల్లో అర్హత లేని ఉపాధ్యాయులచే విద్యా బోధన జరుగుతుంది.పలు పాఠశాలలు అద్దె భవనాల్లో తరగతులు నిర్వహిస్తూ కనీస మౌలిక సౌకర్యాలు కల్పించడం లేదు.విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు,టాయిలెట్స్,ల్యాబ్స్, లైబ్రరీ,ఆట స్థలాలు లేవు.పలు పాఠశాలల్లో ఫిట్నెస్ లేని బస్సులలో పాఠశాలకు తరలిస్తూ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.పాఠశాలల్లో ప్రమాదవశాత్తు ప్రమాదాలు జరిగినప్పుడు ఫైర్ సేఫ్టీ లేదు.ఎదేచ్ఛగా ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలు నిబంధనలు అధిగమించిన విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తూ ఆ పాఠశాలలకు కొమ్ము కాస్తున్నాయి. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్య తీరుపై కలెక్టర్,పై అధికారులు స్పందిం చాల న్నారు. లేనియెడల పోరాటాలను ఉదృతం చేస్తామని సంఘాలు హెచ్చరి ంచాయి.

**అక్రమ కేసులతో ఉద్యమాలను ఆపలేరు:**
సూర్యాపేట జిల్లా కేంద్రంలోని త్రివేణి పాఠశాల అక్రమాలపై ప్రశ్నించిన విద్యార్థి నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయటం హేయమైన చర్య అన్నారు.ఆ పాఠశాలలో ఇదేచ్ఛగా అధిక రేట్లకు పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోని సందర్భంలో పాఠశాల ముందు ఆ సంస్థ అవినీతిపై ప్రశ్నిస్తూ శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులపై యాజమాన్యం ప్రోత్బలంతో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు పాఠశాల సిబ్బంది దుర్భాషలాడుతూ భౌతిక దాడికి ఉసిగొల్పడాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నాం.భౌతిక దాడులకు,అక్రమ కేసులకు భయపడేది లేదు అని ప్రజాస్వామ్యబద్ధంగా విద్యార్థుల పక్షాన నిలబడి పోరాటాలను కొనసాగిస్తాము.విద్యార్థి సంఘ నాయకులపై త్రివేణి పాఠశాల యాజమాన్యం అసత్య ప్రచారాలను మానుకోవాలన్నారు.అనుమతి లేకుండా వసతి గృహం నడుపుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటం సరైంది కాదన్నారు.త్రివేణి పాఠశాలలో అక్రమంగా నిల్వ ఉన్న పాఠ్యపుస్తకాలను అధికారులు స్వాధీన పరుచుకోవాలని వారు కోరారు.ప్రభుత్వం నిబంధనలను ధిక్కరించిన త్రివేణి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉచిత,నాణ్యమైన విద్య అందేంతవరకు విద్యార్థులను ఐక్యపరిచి ఉద్యమాలను చేపడతామన్నారు.ఆ పాఠశాల యజమాన్యం అక్రమంగా పుస్తకాలను విక్రయించి,దండుకున్న ఫీజులను విద్యార్థుల తల్లిదండ్రులకు వాపస్ ఇవ్వాలన్నారు.త్రివేణి పాఠశాలలో జరుగుతున్న అక్రమాలపై చట్టబద్ధంగా పై అధికారుల దృష్టికి తీసుకుపోయి ఆ పాఠశాల గుర్తింపు రద్దు అయ్యేంతవరకు కార్యచరణ రూపొందిస్తాము ఉద్యమాభినం దనలతో. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, పి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు, జనసేవ సమితి అధ్యక్షులు తగుళ్ల జనార్ధన్, పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్, పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పోలోజు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుజుకి సుంచు చారిటబుల్ ట్రస్టు సేవలు మరింత విస్తరించాలి

**- చిమ్మయ్య విద్య పీఠం కేరళ డి ఎన్ డాక్టర్ గ్లోరీ స్వరూప పిలుపు**




**ఆలేరు జూన్ 26 ప్రజా జ్యోతి:**

సుజుకి సుంచు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు భోజన, ఇతర సదుపాయాలను అందించడం అభినందనీయమని చిమ్మయ్య విద్య పీఠం కేరళ డిన్ డాక్టర్ గ్లోరీ స్వరూప అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామంలో సుజుకి సుంచు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు పేద విద్యార్థులు చదువుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లేందుకు సుజుకి సుంచు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పేద విద్యార్థులకు తమ సంస్థ ద్వారా సౌకర్యాలు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. సుజుకి సుంచు చారిటబుల్ ట్రస్టు సేవలను మరింత విస్తరించి, భవిష్యత్తులో పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి, ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లాలని సూచించారు. ప్రపంచంలో ఎన్నటికీ తరిగిపోనిది విద్య మాత్రమేనని అన్నారు. అలాంటి విద్యను క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తూ, గ్రామీణ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు తమ వంతు సహాయ సహకారాలు సుజుకి సుంచు చారిటబుల్ ట్రస్ట్ కు నిరంతరం ఉంటాయని హామీ ఇచ్చారు. సుజుకి సుంచు చారిటబుల్ ట్రస్టు సేవలను ఆలేరు ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమ ఉజ్వల భవిష్యత్తు కోసం పునాదులు వేసుకోవాలని పిలుపునిచ్చారు. సుజుకి సుంచు చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు సుంచు దేవదాసు మాట్లాడుతూ ఆలేరు ప్రాంతంలో విద్య విద్యారంగం బలోపేతం కోసం తమ వంతు కృషి చేస్తున్నామని అన్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు తమ సంస్థ ద్వారా మానసిక ధైర్యాన్ని నింపి, సమాజంలో తలెత్తుకుని జీవించేందుకు తమ వంతు కృషి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వివరించారు. తమ సంస్థ ఆధ్వర్యంలో వయోజన విద్య (రాత్రి బడి), గ్రామాలలోని యువతి యువకులలో గల నైపుణ్యాన్ని వెలికితీస్తూ, వృత్తి విద్య శిక్షణ తరగతులను నిర్వహిస్తామని అన్నారు. గ్రామాలలోని రైతులు సహజ ఎరువుల ద్వారా పంటలను పండించేందుకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తాము అని చెప్పారు. తమ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన యువతి యువకులకు స్వయం ఉపాధి రంగాలలో అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. సుజుకి సుంచు చారిటబుల్ ట్రస్టు సేవలను బలోపేతం చేసేందుకు సుజుకి సుంచు చారిటబుల్ ట్రస్టు సేవలను విస్తరిస్తామని అన్నారు. ఉచిత వసతి గృహాన్ని ఏర్పాటుచేసి తమ సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ వసతి గృహంలోని విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఆలేరు పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థలలో తమ సంస్థ ద్వారా చేర్పించి, వారి భవిష్యత్తు కోసం ఇప్పటికే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆలేరు ప్రాంతంలోని పేద విద్యార్థులకు తమ సంస్థ ఆధ్వర్యంలో ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, అమలు చేసేందుకు ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్ని చర్యలు తీసుకుంటామని వివరించారు. గ్రామ సర్పంచ్ చిరుమర్తి రేణుక నరసయ్య మాట్లాడుతూ తమ గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలను అమలు చేసేందుకు ముందుకు వచ్చిన సుజుకి సుంచు చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులను అభినందించారు. సుజుకి సుంచు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు గ్రామపంచాయతీ పాలకవర్గం తరఫున నిరంతరం సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పద్మ శశిరేఖ సుదర్శన్, మాజీ సర్పంచ్ కోటగిరి పాండరి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు కడకంచి శ్రీలత కృష్ణ, తమ్మడి అంజయ్య, సుంచు ఇందిర రామ్, కడకంచి రాజు, ఊట్కూరి అంజయ్య, కుర్రి సాయికుమార్, ఇన్ఫోసిటీ కంపెనీ ఎండి గోపు సాగర్ రెడ్డి, హైదరాబాద్ స్వరూప మెడికల్ సేవల ఎండి ఆర్ సునీల్ డేవిడ్, పీస్ యూనివర్సిటీ డైరెక్టర్ వై యేసురత్నం, ఎవరెస్టు ఉన్నత పాఠశాల డైరెక్టర్ మిట్టపల్లి విజయ్ కుమార్, విశ్రాంత వ్యవసాయ శాఖ అధికారి ఎస్ ఐసయ్య, సుజుకి చారిటబుల్ ట్రస్టు సభ్యులు, విద్యార్థుల సంరక్షకులు, గ్రామ ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలి- సీఐ చరమంద రాజు

**-పట్టణంలో యాంటీ డ్రగ్ అవగాహన ర్యాలీ**



**హుజూర్ నగర్ జూన్ 26 (ప్రజా జ్యోతి):**
డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలనీ సీఐ చరమంద రాజు ఎస్ఐ నరేష్ కోరారు.మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు హుజూర్ నగర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ చరమంద రాజు ఎస్ఐ నరేష్ సమాజాన్ని పట్టి పీడిస్తున్న మత్తు పదార్థాల మహమ్మారిని అంతమొందించేందుకు, డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని ప్రతి ఒక్కరితో యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పోలీస్ అధికారులు మాట్లాడుతూ యువత తమ జీవితాలను నాశనం చేసే మత్తు పదార్థాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హుజూర్ నగర్ పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఎస్సీ వర్గీకరణతో మాలలకు తీవ్ర అన్యాయం

**మాల మహానాడు జాతీయ అధ్యక్షులు.. తాళ్లపల్లి రవి**



**హుజూర్ నగర్ జూన్ 26 (ప్రజా జ్యోతి):**
ఎస్సీ వర్గీకరణతో మాలలకు అన్యాయం జరిగిందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి అన్నారు. శుక్రవారం పట్టణంలోని టౌన్ హాల్లో సమావేశం ఏర్పాటు చేసి అనంతరం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేసి మాలలను గ్రూప్ సి లో కేటాయించటం వలన మాలలకు 5/. రిజర్వేషన్ కల్పిస్తున్నామని ప్రభుత్వం చెప్పినప్పటికీ ఆ రిజర్వేషన్ అమలు కావడం లేదని ఇటీవల ముద్ర ప్రయోగశాల, టిఎస్ఆర్టిసి వంటి పోటీ పరీక్షలలో మాలలకు చాలా అన్యాయం జరిగిన జరిగిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాల మహా నాడు జాతీయ ఉపాధ్యక్షులు ఇట్టి మల్ల బెంజిమెన్ ,ప్రధాన కార్యదర్శి ఇట్టిమళ్ళ వెంకటేశ్వర్లు, చప్పిడి సావిత్రి ,పాశం కోటమ్మ,మీసం రత్నశ్రీ సుహాసిని, సువార్త తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ పల్టీకొట్టి ఒకరి మృతి

**పెన్‌పహాడ్ జూన్ 26 (ప్రజా జ్యోతి):**
మండల పరిధిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందినట్లు ఎస్సై కస్తాల గోపికృష్ణ తెలిపారు.ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం రాఘవాపురం గ్రామానికి చెందిన కారింగుల సోమయ్య, ఆయన భార్య జానకమ్మ (50) మరికొందరితో కలిసి ట్రాక్టర్‌పై ఎరువు మట్టి లోడ్ చేసుకుని, మండలంలోని ధూపహాడ్ గ్రామంలో అన్‌లోడ్ చేయడానికి బయలుదేరారు.ఈ క్రమంలో మార్గమధ్యంలో ముత్యాలమ్మ గుడి సమీపానికి రాగానే, గడ్డిపల్లి గ్రామానికి చెందిన డ్రైవర్ రాంమూర్తి ట్రాక్టర్‌ను అత్యంత వేగంగా, అజాగ్రత్తగా నడిపాడు. దీంతో ట్రాక్టర్ నియంత్రణ కోల్పోయి రోడ్డు పక్కన ఉన్న లోతైన గుంతలోకి పల్టీ కొట్టింది.ట్రాక్టర్ ట్రాలీ బోల్తా పడి ఎరువు మట్టి కింద నలిగిపోవడంతో జానకమ్మకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. మృతురాలి భర్త సోమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కస్తాల గోపికృష్ణ తెలియజేశారు.

# అనంతారంలోమొహరం సంబరాలు



**పెన్ పహాడ్, జూన్ 26(ప్రజా జ్యోతి):**
మండల పరిధిలోని అనంతారం గ్రామంలో మొహరం (పీర్ల) పండుగ ముగింపు వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. పండుగ ఆఖరి రోజు కావడంతో గ్రామంలో పండగ వాతావరణం మొహరం వేడుకల ముగింపు సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ఊరేగింపు అందరినీ ఆకట్టుకుంది. డప్పు వాయిద్యాల దరులు, లయబద్ధమైన చప్పుళ్ల మధ్య యువతీ యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేశారు.ప్రతి ఒక్కరూ ఒకరినొకరు పలకరించుకుంటూ సంబరాల్లో మునిగితేలారు.ఈ వేడుకల్లో ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షుడు షేక్ మస్తాన్ ప్రత్యేకంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా, మతసామరస్యానికి ప్రతీకగా మొహరం పండుగను ఇక్కడ ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. డప్పు వాయిద్యాలు, సంప్రదాయ నృత్యాల నడుమ పండుగ ఆఖరి రోజు వేడుకలు గ్రామంలో సరికొత్త ఉత్సాహాన్ని నింపాయని ఆయన కొనియాడారు.గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పడవ ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు మృతి



**పెన్‌పహాడ్ జూన్ 26(ప్రజా జ్యోతి):**మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామానికిఎ చెందిన జక్కుల వెంకన్న (65) అనే వృద్ధుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు పెన్‌పహాడ్ ఎస్సై కస్తాల గోపికృష్ణ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జక్కుల వెంకన్న గ్రామంలోని పెద్ద చెరువుకు మత్స్య కార్మికుడిగా పని చూసుకునేవారు.మే14వ తేదీన విధుల్లో భాగంగా చేపలకు మేత వేసి వాటిని పరిశీలించడానికి ఆయన పడవపై వెళ్లారు.ఆ సమయంలో ప్రమాదవశాత్తు పడవను గుద్దుకున్నారు. ఎలాగోలా ఒడ్డుకు చేరి ఇంటికి వచ్చినప్పటికీ, అప్పటినుండి ఎడమవైపు పక్కటెముకలు విరిగి తీవ్రంగా గాయపడ్డారు.మొదట సూర్యాపేటలో ప్రాథమిక చికిత్స చేయించుకున్నా నొప్పి తగ్గకపోవడంతో, కొదాడ హాస్పిటల్‌కు, ఆపై సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆరు రోజుల పాటు చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ జూన్ 25న ఉదయం పరిస్థితి విషమించి ఆయన మృతి చెందారు. మృతుడి కుమారుడు జక్కుల బిక్షపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోపికృష్ణ వివరించారు.